బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

రాఘవరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూన్ 3: చిన్న చింతకుంట మండలం పెద్దవడ్డెమాన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని బాధితుడు రాఘవరెడ్డి ఇంటికెళ్లి తన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని పరామర్శించారు.

ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

● ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, జూన్ 3: ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట, పెద్దదర్‌పల్లి, టంకర, మునిమోక్షం, తిరుమలగిరిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం టంకరలో రైతులకు విత్తనాలు అందజేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్, నాయకులు సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్, నవనీత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నిరుద్యోగుల వినతి

మహబూబ్‌నగర్, జూన్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ వేసి ఇంతవరకు ఉద్యోగ పోస్టుల నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగ జీవితాలతో ఆడుకోవద్దని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చినహామీ ప్రకారం వెంటనే ఖాళీ పోస్టులు వేయాలని కోరుతూ.. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. నిరుద్యోగులు శ్రీకాంత్, బాలు, నరేశ్, హర్ష, సాయికృష్ణ, వెంకటేశ్, శివ ఉన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం

రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, జూన్ 3: గ్రామీణ ప్రాంతంలోని ప్రతిరైతుకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు అందిస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు కంది, జొన్న, వరివిత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో రాజేందర్ అగర్వాల్, నాయకులు అరవిందకుమార్ రెడ్డి, అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల, చిన్నచింతకుంట), జూన్ 3: ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి చట్టంతో భూముల సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కౌకుంట్ల మండలంలోని దాసర్‌పల్లి, చింతకుంట మండలంలోని ఏదులాపూర్‌లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఏదులాపూర్‌లో నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా తాసీల్దార్లు సుందర్‌రాజ్, ఎల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

భూత్పూర్, జూన్ 3: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతువేదికలో భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మండలాల్లో ఎంపిక చేసిన రైతులకు వరి, జొన్న, కంది నాణ్యమైన విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో ఏవోలు మురళీధర్, బ్యూల, అనిల్, వ్యవసాయ శాస్త్రవేత్త మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శెట్టి శేఖర్, శ్రీహరి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతు చేయాలని నిరసన

కల్వర్టు వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ధన్వాడ, జూన్ 3: మండల కేంద్రంలోని దళితవాడలో ఇటీవల ధ్వంసమైన కల్వర్టుకు మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. కల్వర్టు ధ్వంసం కావడంతో పాతపల్లి, కంసాన్‌పల్లికి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినట్లు పేర్కొన్నారు. వర్షాలు కురుస్తుండడంతో స్థానికులకు మరింత ఇబ్బందులు ఏర్పాడుతాయని వెంటనే అధికారులు కల్వర్టు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, శివరాజ్, రాజుసాగర్, సురేందర్, చంద్రశేఖర్, నర్సింహులు, బుజ్జి, హన్మంతు, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, JYOTHI R W/o BABU RAO P, R/o H-No: 11-8/4/A, Krishna Nagar, Marlu, Mahabubnagar town and Dist.Telangana., hereby declare that I have changed my name from MANJULA RAO to JYOTHI R.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పునరావాస పనులు వేగవంతం చేయాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

ఆర్‌అండ్‌ఆర్ పనులపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 3: ఉదండ పుల్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ కింద కేటాయించే స్థలం తోపాటు పునరావాస పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వేల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉదండా పుల్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండాపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్న గట్టు తండా, శామగడ్డతండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలు, అవార్డ్ అందుకున్న వారందరికీ పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం కేటాయించాలన్నారు. వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, జీపీ భవనం, పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్‌ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి, అత్యవసర పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఆర్డీవో నవీన్, అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో రైతులకు మేలు

బాలానగర్/రాజాపుల్, జూన్ 3: భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం బాలానగర్ మండలం కేతిరెడ్డిపల్లి, రాజాపుల్ మండలం రంగారెడ్డిగూడలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని పలు అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించడం తోపాటు, రైతులకు వారి భూములపై పూర్తి హక్కును కల్పించే దిశగా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. మూసాపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు నిర్వహించి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మండలాలు, రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. తాసీల్దార్, డిప్యూటీ తాసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి ప్రతి రోజూ ప్రతి మండలంలోని రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భూముల రికార్డుల్లో పేర్లు తప్పులు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం, నిషేధిత జాబితాలోని భూముల సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టాదారు పాసుపుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించి కొత్తగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి, నిర్ధేశిత గడువులో ఆయా సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్‌డెస్క్, జనరల్ డెస్క్‌ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పని తీరును కలెక్టర్ పరిశీలించారు. సమస్యలపై దరఖాస్తు దారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. డీటీ లిఖితారెడ్డి, రైతులు పాల్గొన్నారు. పెద్దాయపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి గూడలో రాజాపుల్ తాసీల్దార్ రాధాకృష్ణ పాల్గొన్నారు.


మహిళా రైతు నుంచి దరఖాస్తును స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

నిబంధనల ప్రకారమే ఇండ్లు నిర్మించాలి

బాలానగర్ (రాజాపుల్), జూన్ 3: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గృహనిర్మాణ శాఖ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం రాజాపుల్ మండలం రంగారెడ్డిగూడలో భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అనంతరం మండల అధికారులతో కలిసి గ్రామంలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంతో 75ఇండ్లు మంజూరయ్యాయని, 13ఇండ్లకు సంబంధించి బేస్‌మెంట్ పనులు పూర్తిచేశారని, 25ఇండ్లకు మార్కింగ్ చేశారని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ఆంజనేయులు ఇంటిని పరిశీలించి మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగుల విస్తీరణంలో ఇంటి నిర్మాణం చేపట్టారు, ఎంత ఖర్చు అవుతుందని ప్రశ్నించగా, 547 చదరపు అడుగులలో నిర్మాణం పనులు చేపట్టామని, రూ.10లక్షలు ఖర్చు అవుతుందని లబ్ధిదారుడు ఆంజనేయులు కలెక్టర్‌కు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గృహనిర్మాణ శాఖ అధికారులు రూపొందించిన డిజైన్ ప్రకారం, యూనిట్ కాస్ట్‌లో ఇల్లు నిర్మించుకోవాలన్నారు. సొంత నిర్ణయాలతో ఇష్టం వచ్చినట్లు ఇల్లు నిర్మించుకుని అప్పులపాలు కాకూడదన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

భూసమస్యల పరిష్కారానికి భూభారతి

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

భూత్పూర్/అడ్డాకుల, జూన్ 3: భూసమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి పథకాన్ని అమలు చేసినట్లు అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నాసాగర్, అడ్డాకుల మండలంలోని శాఖాపుల్‌లో జరుగుతున్న భూభారతి కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తాసీల్దార్ కిషన్ మాట్లాడుతూ.. గోప్లాపూర్‌లో 17, అన్నాసాగర్‌లో 8 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ గీత, ఆర్ఐలు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 3: మండలంలోని వెంకటపుల్, ఏక్లాస్‌పూర్‌లో మంగళవారం తాసీల్దార్ రాంకోటి ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలున్న రైతులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి పరిష్కరానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ బీబీ హజ్రా, ఆర్ఐ, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, జూన్ 3: మండలంలోని కంసాన్‌పల్లీలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు తాసీల్దార్ సింధూజ హాజరయ్యారు. కార్యక్రమంలో లక్ష్మి, చంద్రయ్య, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

భూభారతితో సమస్యలు దూరం

దేవరకద్ర, జూన్ 3: భూభారతి చట్టంతో భూ సమస్యలు దూరమవుతాయని తాసీల్దార్ కృష్ణయ్య సూచించారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపల్లి, అజిలాపూర్‌లో గ్రామ రైవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. భూసమస్యలను పరిష్కరించేందుకు మండలంలోని రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి గ్రామంలో రైవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో రెవెన్యూ సిబ్బంది వచ్చినప్పుడు రైతులు ఏమైనా సమస్యలుంటే దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, జూన్ 3: భూ భారతి రెవెన్యు సదస్సులలో భూముల సమస్యలను పరిష్కరించాలని తాసీల్దార్ నర్సింగరావు రైతులకు సూచించారు. మంగళవారం జడ్చర్ల మండలంలోని ఈర్లపల్లి, అల్వాన్‌పల్లిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 39 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకట్రాములు, హర్షారెడ్డి, మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నవాబుపేట మండలంలో..

నవాబ్‌పేట, జూన్ 3: మండలంలోని కొండాపూర్, హజిలాపుల్‌లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ హరలింగం హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ తుల్సీరామ్‌నాయక్, డీటీ సువర్ణ, ఆర్ఐ గాయత్రి పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

సమస్యల పరిష్కారానికే సదస్సులు

మక్తల్, జూన్ 3: మండలంలో ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడిగండ్లలో 17, జవలాపురంలో 19 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, రాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూభారతితో శాశ్వత పరిష్కారం

మహ్మదాబాద్/గండీడ్ జూన్ 3: భూభారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉమ్మడి మండలంలోని కప్లాపుల్, సంగాయిపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి ఉన్న ప్రతిరైతుకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. భూభారతి చట్టంతో ఎన్నో ఏండ్లుగా పేరుకపోయిన సమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు. అనంతరం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తు కొద్దిపంట కార్యక్రమంలో పాల్గొని రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. కొండాపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్లు మల్లికార్జున్‌రావు, విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవోలు దేవన్న, నరేందర్‌రెడ్డి, ఏవోలు రాంపాల్, నరేందర్, డీటీలు మాధవి, శేఖర్ పాల్గొన్నారు.

ప్రతిభను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 3 : విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు అన్నారు. మంగళవారం మెట్టుగడ్డలోని బీసీటీఏ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, కేజీబీవీల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈనెల 5న గురువారం ఉదయం 10గంటలకు పట్టణంలోని అల్మాస్ పంక్షన్ హాల్‌లో మహాత్మా జ్యోతిబా పూలే పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో బీసీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు, గురుప్రసాద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్, ధనుంజయ, రాష్ట్ర కోశాధికారి రమేశ్, జిల్లా కోశాధికారి మల్లేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

● కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి

మూసాపేట, జూన్ 3: బీజేపీలో ఒంటెద్దు పోకడలు మానుకోవాలని కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. తాను మూడు దశాబ్దాలుగా బీజేపీ ఎదుగుదలకు కృషిచేసినట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి అడ్డాకుల మండలంలోని కార్యకర్తలను ఎలాంటి కల్మషం లేకుండా కలుపుకొని పోయేవాళ్లమున్నారు. ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలను ఏర్పాటు చేసింది నేనేనని చెప్పారు. నాడు ప్రతిపక్ష పార్టీలో ఉండే నాయకులు మమ్మళిని అవ పేళన చేసినా పట్టించుకోకుండా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కొంత కొలంగా దేవరకద్ర నియోజకవర్గంలో ముసలం పుట్టిందని, నియోజకవర్గంలో పార్టీ కోసం ఏండ్ల తరబడి పనిచేసిన సీనియర్ నాయకులను ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వారు పార్టీలో చేరే సమయంలో మేమంతా సంతోషంగా ఆహ్వానించామని.. ఇప్పుడు వారు పార్టీ కోసం పనిచేసే నాయకులను పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు నిదర్శనం నాతోపాటు పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మంగళవారం అడ్డాకుల, మూసాపేట మండాలాలకు చెందిన బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారని చెప్పారు. ఒంటెద్దు పోకడతో పార్టీ బలోపేతం కాదని.. మాలాంటి కొంతమంది నాయకుల పేర్లు చెబితేనే బీజేపీ అని గుర్తింపు ఉందని, పార్టీలోనే విభేదాలుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలుపొందుతామని ప్రశ్నించారు. ఇకనైనా పార్టీ నాయకులు పద్ధతి మార్చుకొని అందరినీ కలుపుకొని పోవాలని కోరారు. లేదంటే రాష్ట్రస్థాయి నాయకులతో చర్చిస్తామని చెప్పారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులకు పతకాలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 03 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్‌లో గతనెల 31 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన ఏడుగురు క్రీడాకారులు పతకాలు సాధించారు. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఎండీ.రెహాన్‌బాబా, ప్రస్సు రజత పతకాలు, జాన్విత ప్రిన్సి, పవిత్ర, రోషిణి, అమలశ్రీ, ధర్మతేజ్, ఆస్మిత్ కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించడం పట్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీనియర్ మాస్టర్ సురేందర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన వారిని మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.సాయిలు, బ్లాక్‌బెల్ట్ విద్యార్థులు వర్షిని, లిఖిత్, గాయత్రి, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో సీనియర్ మాస్టర్

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణీ

మల్లెబోయిన్‌పల్లిలో విత్తనాలను అందజేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

జడ్చర్ల, జూన్ 3: మండలంలోని మల్లెబోయిన్‌పల్లి రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 9 క్లస్టర్లకు చెందిన రైతులకు వ్యవసాయశాఖ అధికారులు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. మంగళవారం జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లిలోని రైతువేదికలో మండలంలోని గ్రామాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతులకు విత్తనం.. రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా వరి, జొన్న, కంది విత్తనాలను రైతులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఏవో గోపీనాథ్, ఏఈవోలు నవనీత, శారధ, సంతోష్, ఏఎంసీ డైరెక్టర్ యాకుబ్, నిత్యానందం వెంకటయ్య, బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, అశోక్‌మోదవ్, అంజిరెడ్డి, లక్ష్మణ్‌రావు, నర్సింహులు ఉన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

మరికల్,/ధన్వాడ, జూన్ 3: గ్రామగ్రామాన విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తామని మరికల్ ఏవో రహమాన్ ఖాన్, ధన్వాడ ఏవో నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం రైతువేదికల్లో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అనిల్‌కుమార్, సరిత, ధన్వాడ సింగల్‌విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ఏఈవోలు పరశురాం, వహీదాబేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, జూన్ 3: మండల కేంద్రంలోని రైతువేదికలో ఏవో మణిచందర్ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, విస్తరణ అధికారులు అజయ్, గోపాల్, రవి, నరేశ్, శివ జ్యోతి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జూన్ 3: గ్రామాల్లో రైతులు నాణ్యమైన విత్తనాలను సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఉపేంద్ర సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నరేవల్ల